క్లుప్తంగా

వైద్య శిబిరం

నార్నూర్: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని గుండాల, తండా, గోండుగూడ, చిత్రుగూడ గ్రామాల్లో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రాథోడ్ తులసిదాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, హెల్త్ అసిస్టెంట్ గోకుల్, జవహర్, ఏఎన్‌ఎం మాన్కుబాయి, హిమబిందు, అంగన్‌వాడీ టీచర్ విజయ్, లక్ష్మి, సీత పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి రక్త నమూనాలు సేకరించారు. వైద్యాధికారులు కృష్ణవేణి, దినేష్‌లు ఆరోగ్య విషయాలను విద్యార్థులకు వివరించారు. ఫార్మాసిస్ట్ కిషన్, ఏఎన్‌ఎం ఆయేషా, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తుకు బానిస కావద్దు

బోథ్: యువత మత్తుకు బానిస కావద్దని సామాజిక కార్యకర్త బాశెట్టి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని సొనాల గ్రామంలో రామాలయం మట్టి గణపతి మండపం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత గంజాయి, మద్యం సేవించడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఆర్థికంగా కుటుంబాలను బలహీన పడటం వంటి అంశాలను వీడియో ద్వారా వివరించారు. అనంతరం సీపీఆర్ ఎలా చేయాలో వివరించారు. పర్యావరణ పరిరక్షణ, సైబర్ క్రైమ్ నేరాల గురించి తెలియజేశారు.

అనాథలను ప్రభుత్వం ఆదుకోవాలి



అనాథ పిల్లలతో నాయకులు

సిరికొండ: మండల కేంద్రంలోని దళిత సామాజిక వర్గమైన మాదిగ కులానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు దాసరి శ్రీనివాస్ దంపతులు ఇద్దరు మృతి చెందడంతో వారి పిల్లలు అనాథలు అయ్యారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ అన్నారు. శనివారం చిన్నారులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు గాయక్వాడ్ సురేశ్, సుభాష్, గోటుముక్కల మధుకర్, సుంకే అనిల్, ఓరగంటి లస్మన్న, కోలపూరి గురుమూర్తి, ఓరగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

తాంసి: మండలంలోని సావర్గాం గ్రామంలో శనివారం గ్రామ మాల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం సభ్యుల సమక్షంలో గ్రామకమిటీ అధ్యక్షుడిగా సాకి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా ప్రకాశ్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు భరత్, పోచ్చన్న, మధుకర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం

బోథ్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన ఉమేష్‌రావు, ఎకనామిక్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌లు బదిలీ కావడంతో గ్రామస్తులు, ఏబీవీపీ నాయకులు శనివారం శాలువాతో సత్కరించారు. గత 10 ఏళ్లుగా పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్ది, ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఎంతో కృషి చేశారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిడి ఆకాశ్, సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్‌లు అన్నారు. వారి సేవలను విద్యార్థులు మరచిపోరని కొనియాడారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్

తాంసి: భీంపూర్ మండల పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా గంపల ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన భీంపూర్ మండలశాఖ సర్వసభ్య సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉస్కం తిరుపతితో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని నూతన సభ్యులు తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలోపి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు చిలక సతీష్ విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స గురించి వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పోశెట్టి, ఉపాధ్యాయులు రమణ, సుబ్బారెడ్డి, మహేందర్, ప్రహ్లద్, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

56 రకాల నైవేద్యాలు

బోథ్: మండల కేంద్రంలోని వైశ్య సంఘం గణేశ్ మండలి ఆధ్వర్యంలో మహిళలు శనివారం వినాయకునికి 56 రకాల చెప్పన్ భోగ్ నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైశ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు బాసటగా పథకాలు

- ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న మహిళలు
- గ్రామాల్లో పెరుగుతున్న వ్యాపారాలు



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు జాదవ్ పంచాపుల. గ్రామం సిరికొండ. ఈమె పీఎంఎఫ్‌ఎంఈ పథకం కింద రూ.6 లక్షలతో బ్యాంకు రుణం తీసుకొని దాల్ మిల్ ఏర్పాటు చేసుకుంది. అంతకుముందు ఎలాంటి ఉపాధి లేకపోవడంతో వారి జీవనం గడవడం కష్టంగా ఉండేది. ఇప్పుడు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగపడింది. దాల్‌మిల్ ద్వారా వచ్చే పప్పును జిల్లాల్లోని ప్రభుత్వ హస్టళ్లకు సరఫరా అయ్యేలా ప్రభుత్వం తమకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతుంది.



తిమ్మాపూర్‌లో ఆయిల్ మిల్ ప్రారంభిస్తున్న కలెక్టర్

సిరికొండ: మహిళలు వారి కాళ్ల మీద నిలబడి ఆర్థికంగా స్వావలంబన దిశగా అడుగులు వేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకం ప్రవేశపెట్టి జిల్లా గ్రామీణాభివృద్ధి పేదరిక నిర్మూలణ సంస్థ సౌజన్యంతో మండల సమాఖ్య మహిళలకు జీవనోపాధిని కల్పించేలా గ్రామాల్లో వ్యాపారం చేసేలా ప్రోత్సహిస్తుంది.

సబ్సిడీ రుణాలు...

ఇందిరా మహిళ శక్తి పథకం కింద మండల సమాఖ్య సంఘం సభ్యులకు బ్యాంకు లింకుతో వ్యాపారాలు చేసుకునేందుకు సంఘం మహిళలకు సబ్సిడీ రుణాలను అందిస్తుంది. దీంతో వారు సబ్సిడీ రుణాలతో వారి గ్రామాల్లో వ్యాపారాలు ప్రారంభిస్తారు. పిండిగిర్నిలు, దాల్ మిల్, కుట్టు మిషన్‌లు, స్టీల్ వ్యాపారం, ఆయిల్ మిల్‌లు, హోటల్స్, జనరల్ స్టోర్స్, బ్యూటీ పార్లర్‌లు, బట్టల దుకాణాల వ్యాపారాలు చేసుకునే వీలుంటుంది. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి స్వయంగా వ్యాపారం చేసి ఆర్థికంగా నిలదొక్కుకునే సువర్ణ అవకాశం ఉంటుంది.

పీఎంఎఫ్‌ఎంఈ ద్వారా..

కేంద్ర పథకమైన ప్రధాన మంత్రి సూక్ష్మ పరిశ్రమ(పీఎంఎఫ్‌ఎంఈ) కింద కూడా స్వయం సహాయక సంఘాలకు రుణాలను మంజూరు చేస్తుంది. దీంతో కూడా మహిళలు జీవనోపాధి పొంది ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు 8 మంది మహిళలకు పిండిగిర్నిలు, దాల్ మిల్‌లు ఏర్పాటు చేసుకున్నారని సెర్ప్ అధికారులు చెబుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



మహిళ సంఘాలు ఇందిరా మహిళ శక్తి, పీఎంఎఫ్‌ఎంఈ పథకాల ద్వారా బ్యాంకులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి రంగంలో రాణించాలి. గ్రామీణావృద్ధి సంస్థ ద్వారా మండల సమాఖ్య సంఘాలకు అనేక రకాల జీవనోపాధిని కల్పిస్తుంది. తిమ్మాపూర్‌లో ఆయిల్ మిల్‌ను ప్రారంభించడం జరిగింది. ఇలా ప్రతీఒక్క మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- సంతోష్ కుమార్, సెర్ప్ ఏపీఎం, సిరికొండ

ఉపాధి దొరికింది



మారుమూల గిరిజన గ్రామంలో మాకు ఎలాంటి జీవనోపాధి లేదు. దీంతో మేం ఎలాంటి పని లేకుండా కూలీ పనికి వెళ్లేదాన్ని. స్వయం సంఘంలో సభ్యురాలుగా ఉన్న సమావేశంలో ఈ పథకాల గురించి అధికారులు చెబితే ఆయిల్ మిల్‌ను ఏర్పాటు చేసుకుంటానని చెప్పి పథకం ద్వారా 2.80 లక్షల బ్యాంకు రుణం తీసుకొని, వ్యాపారాన్ని ప్రారంభించండి.

- లక్ష్మిబాయి, తిమ్మాపూర్, ఆయిల్‌మిల్ యాజమాని

గణనాథుడికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు



పూజలు నిర్వహిస్తున్న సీఐ, ఎస్సై

ఉట్నూర్‌రూరల్: మండలంలోని లక్కారం గ్రామంలో హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని గణనాథుడిని శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు దర్శించుకున్నారు. ప్రజలంతా ఆయుఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.

మట్టి వినాయకుడిని దర్శించుకున్న సీఐ, ఎస్సై

బోథ్: మండల కేంద్రంలోని లోకమాన్య గణేశ్ మండలి వద్ద బోథ్ సీఐ రమేశ్, ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అన్నప్రసాదాలను స్వీకరించారు. గత 13 ఏళ్లుగా మట్టి విగ్రహానికి ప్రతిష్టిస్తున్న లోకమాన్య యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో లోకమాన్య యూత్ సభ్యులు ఉన్నారు.

తాంసి: వినాయక చవితి పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో ప్రతిష్టించిన గణనాథుడు భక్తుల పూజలను అందుకుంటున్నాడు. వారం రోజుల క్రితం ప్రతిష్టించిన వినాయకుని నిర్వాహకులు పూజలు నిర్వహించి మండపాల వద్ద అన్నదాన, ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. తాంసి, కప్పర్ల, వడ్డాడి, పొన్నారి, గిరిగాం, పాలోదితో పాటు భీంపూర్ మండలంలోని నిపాని, పిప్పల్‌కోటి, వడూర్, దనోర, రాంపూర్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి నిమజ్జనం చేశారు. ఫ్రెండ్స్ గణేశ్ మండలి వద్ద లడ్డు వేలం పాటలో కాంగ్రెస్ నాయకుడు రామన్న యాదవ్ రూ.6 వేలకు లడ్డును దక్కించుకున్నాడు.

మాజీ మంత్రి పూజలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో గణేశ్ మండపాలను మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న సందర్శించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకొని వినాయక చవితి వేడుకల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న దేవేందర్

ఎదులాపురం: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సరైన సమయంలో వేతనాలు అందక మున్సిపాల్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతీ నెల 5వ తేదీలోగా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లను సంప్రదించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, చిరంజీవి, కాంతారావు, అశోక్, ఊషన్న, శ్రీనివాస్, లక్ష్మి, సంగీత, సక్కుబాయి పాల్గొన్నారు.

‘గృహజ్యోతి’ సద్వినియోగం చేసుకోండి



దరఖాస్తు చేసుకున్న వారికి రశీదు అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్ అన్నారు. శనివారం మావల మండలంలోని వాఘాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొలాంగూడ విద్యుత్ వినియోగదారులకు గృహజ్యోతి బిల్లులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా పేదలకు 200లలోపు యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి ఎవరికైనా విద్యుత్ మీటర్ కనెక్షన్ లేకపోతే అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 938కే ఇంటికి విద్యుత్ మీటర్ అందించడం జరుగుతుందన్నారు. గొండుగూడ గ్రామానికి చెందిన 26 కుటుంబాలు మీటర్‌కు దరఖాస్తు చేసుసుకున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామపటేల్ కొడప లస్మన్న, కొడప కేశవ్‌రావ్, కొడప జ్యోతి రావ్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పిప్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలి



విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

బజార్‌హత్నూర్: మండలంలోని పిప్రి గ్రామాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దత్తత తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని, ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రూ.45 కోట్లు నిధులు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. ఆగస్టు 7న పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క పాల్గొని పిప్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని, అంతర్గత రోడ్లు, ఆర్అండ్‌బీ రోడ్డు రెండు వరుసలు, ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం, అంబేద్కర్ భవన నిర్మాణం, సాగునీటి కోసం కడెం వాగుపై కనకాయి లిఫ్ట్ ఇరిగేషన్, కడెం వాగుపై కుప్టీ ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోట్ముకులే మధుకర్, గవాలే అనిల్ కుమార్, ప్రభు, అయిండ్ల సాయికుమార్, రాజేశ్వర్, రాజు, పోశెట్టి, రవి, సురేష్, మణికంఠ, రాకేశ్, మహేశ్, అరుణ్ పాల్గొన్నారు.

వర్గీకరణ కమిటీని రద్దు చేయాలి



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

ఇంద్రవెల్లి: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీని వెంటనే రద్దు చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ క్రిమిలేయర్ తీర్పుపై ఇప్పటి వరకు వంద రివ్యూ పిటిషన్లు దాఖలు చేసిన స్పందించని రాష్ట్ర ప్రభుత్వం, వర్గీకరణ విషయంలో కమిటీని వేయడం అత్యంత దారుణమన్నారు. వర్గీకరణ కమిటీని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాగ్మరే కామ్‌రాజ్, భీం ఆర్మీ డివిజన్ అధ్యక్షుడు పరతవాగ్ సండిప్, మస్కే రాజువర్ధన్, కాలే శివాజీ, సునీల్, అతిష్ కాంబ్లే, సత్యానంద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన ఆదివాసీ నాయకులు



ఎస్సైని సన్మానిస్తున్న ఆదివాసీ నాయకులు

నార్నూర్(గాదిగూడ): గాదిగూడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌ను శనివారం ఆదివాసీ సంఘాల నాయకులు మర్యదపూర్వకంగా కలిశారు. ఏజెన్సీలో ఆదివాసీ గిరిజనుల పరిస్థితి, మండల పరిస్థితిని వివరించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. తొందరపడి కేసులు పెట్టకుండా కౌన్సిలింగ్ ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్సై మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ తమ సహకారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ సంతోష్, ఆదివాసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు కనక ప్రభాకర్, కోట్నాక్ పాండురంగ్, శంకర్, మారప్పా గంగారాం, మెస్రం సంతోష్, ఆత్రం విజయ్ పాల్గొన్నారు.

బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడి హౌస్ అరెస్ట్

ఆదిలాబాద్: జైనూర్ ఘటన నేపథ్యంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్‌ను శనివారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో డీడీ కాలనీలోని ఆయన నివాసంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. చలో జైనూర్ కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చిన నేపథ్యంలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కల్యాణ్‌నాయక్ మాట్లాడుతూ ఆదివాసీ మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళకు న్యాయం చేయాలని కోరితే అక్రమ అరెస్టులు చేయిస్తుందని మండిపడ్డారు. నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

పర్యావరణ హితం.. వారి అభిమతం

- ఏళ్లుగా మట్టి గణపతులనే ప్రతిష్టిస్తున్న సభ్యులు
- సంప్రదాయబద్ధంగా పూజల నిర్వహణ

బోథ్: హిందూ సంప్రదాయ పండుగల్లో వినాయక చవితికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ప్రతిష్ఠించి నవ రాత్రులు పూజిస్తారు. యువకులు, స్నేహితులు, కాలనీవాసులు, కులసంఘాల నాయకులు ఒక్క చోట చేరి పండుగను ఘనంగా జరుపుకుంటారు. స్వాతంత్ర్యం రాకముందు ప్రతీఒక్కరిని జాగృతం చేసేందుకు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గ్రామాల్లో మండపాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతీ గ్రామంలో గణపతులను ప్రతిష్టిస్తున్నారు. గతంలో మట్టితో తయారు చేసిన గణపతులను పూజించేవారు. మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణానికి మేలు చేయడంతో పాటు పూజా ఫలం సిద్ధిస్తుందని పలువురు వేద పండితులు పేర్కొంటారు. కాలక్రమేణా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. దీంతో పర్యావరణం కలుషితమవుతోంది. ఇక నిమజ్జనం రోజు సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేయాల్సి ఉండగా.. చాలా చోట్ల అందుకు భిన్నంగా నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో బోథ్ మండల కేంద్రానికి చెందిన లోకమాన్య గణష్ మండలి, సొనాలలోని హిందూ జాగరణ గణేశ్ మండలి వారు ప్రతీఏడాది మట్టితో గణపతిని ప్రతిష్ఠించి, సంప్రదాయబద్ధంగా పూజలు చేస్తూ.. నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

హిందూ ధర్మం కాపాడుతూ..

పర్యావరణంతో పాటు, హిందూ సాంప్రదాయాలను కాపాడాలని, ఈతరానికి మట్టి గణపతి ప్రాముఖ్యతను తెలియజేయడానికి మండలంలోని సొనాల గ్రామంలోని రామాలయంలో హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గణపతి ప్రతిష్టాపన భక్తి భావనతో కూడుకున్నదని తెలియజేస్తూ ప్రతి రోజు భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



16 ఏళ్లుగా మట్టి గణపతి..



బోథ్ మండలంలోని లోకమాన్య యూత్ గత 16 ఏళ్లుగా మట్టి గణపతినే ప్రతిష్టిస్తున్నారు. లోకమాన్య బాల గంగాధర్ తిలక్‌ను స్ఫూర్తిగా తీసుకుని లోకమాన్య యూత్‌గా ఏర్పడి వివిధ రూపాల్లో మట్టితో తయారు చేసిన గణపతిని ప్రతిష్టిస్తున్నారు. నిమజ్జనం రోజున భక్తిపాటలతో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువతా మేలుకో పేరిట గ్రామంలో భగవద్గీత పుస్తకాలను అందించారు. యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని, భక్తిభావం పెంపొందించుకోవాలని అంటున్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

తాంసి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో పాటలు, ఉపన్యాస, నాటికలు వేయించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు సంతోష్‌ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీని వాస్, సతీష్, మహేశ్, రంజన, కరుణ పాల్గొన్నా రు.

నార్నూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ పాఠశాలలో హిందీ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. నోడల్ అధికారి పవార్ అనిత మాట్లాడుతూ.. ప్రపంచంలోనే హిందీ భాషకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. కార్యక్రమాల్లో పీజీహెచ్ జాదవ్ విట్టల్, ప్రిన్సిపాల్ ఆంజనేయులు, పీటీ విశ్వనాథ్ ఆడే, ఉపాధ్యాయులు వసంత్, సూరజ్, రాథోడ్ ప్రకాశ్ పాల్గొన్నారు.



హిందీ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న సిబ్బంది

బేల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భగవాండ్లు మాట్లాడుతూ హిందీ భాషలో ఉన్న విద్య, సాంస్కృతిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు హిందీ అధ్యాపకుడు ఎండీ వహిద్‌ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అమిడ్‌వార్ వినోద్, రూపేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలగంలోని కేబీప్రాంగణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ.. హిందీ భాష విశిష్టత గురించి వివరించారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరూ హిందీ నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాయిప్రసాద్, అధ్యాపకులు చంద్రశేఖర్, అనిత, రవీందర్, రాజశేఖర్, కరుణాకర్, శ్రీకాం, శ్రీనివాస్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: కేజీబీవీ పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ భాషా ఉపాధ్యాయురాలు షాహిన్‌ను ప్రత్యేకాధికారి రజిత, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని సుంకిడి ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వై. రామిరెడ్డి పాఠశాల సీనియర్ హిందీ ఉపాధ్యాయులు హిందీ భాషా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్ పేటుకులేను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి, సుజాత, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు



మరమ్మతులు చేయిస్తున్న చైర్మన్

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలకు శనివారం మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడి తాగునీరు కలుషితమవుతుందని కాలనీవాసులు విన్నవించడంతో చైర్మన్ స్పందించి మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో నాయిని సంతోష్, జన్నారపు శంకర్, భీమేశ్వర్, జనార్దన్, చందు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.